# వెతకని తీగ

రచన పెద్దింటి రామమూర్తి లక్ష్మణ్


**ఆకాశానికి పోటీ పడుతున్నట్లుగా దూరాన షిప్పుయార్డులో నిలుచున్న క్రేన్లు, గగన వీధులలో విహరించి అలసి రెక్కలార్చి విశ్రాంతి పొందుతున్న ఖగరాజాల్లా విమానాలు, మానవుని మేధాశక్తికి ప్రతిబింబంగా మెరుస్తూ నిలుచున్న నూనె కర్మాగారాలు, రైలులో విశాఖపట్నానికి వస్తున్న నాకు ఏదో పెద్ద దేశంలోని నగరానికి, పెద్ద హోదాతో వస్తున్నట్లనిపించింది**

హుషారుగా ఈల వేశాను. విశాఖలో తనో చక్కని ఇల్లు తీసుకుంటాడు. అందులో నేను, రాధిక ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ గంటలకు గంటలు నిముషాలుగా దొర్లించేస్తారు. చిలకా గోరింకల్లా తిరుగుతూ సినిమాలు, పార్కులు, బీచ్....ఓహ్ ఆ జీవితం. ఏమని చెప్పను?

సిగ్నలు ఇవ్వలేదు కాబోలు. ఊహాలోకాల్లో తేలిపోతున్న నేను, రైలు గట్టిగా కూసి కుదుపుతో ఆగడంతో వాస్తవికతలోకి వచ్చి పడ్డాడు. ఆ క్షణంలో నా నిజ స్థితి నాకు తెలిసొచ్చింది. పొట్ట చేత్తో పట్టుకుని గుమాస్తా గిరీ వెలగబెట్టడానికి వస్తున్న అతి సామాన్య మానవుడిని నేను. తిరిగి బండి కదిలింది. పక్షి ఒకటి తీగలపై కూర్చుని మనుష్యులను వింతగా పరికిస్తోంది. దూరంగా ఆకాశంలో మేఘాలు దూది పింజల్లా తేలిపోతున్నాయి.

బండి ప్లాటుఫారం మీదికి ప్రవేశించసాగింది. ప్రయాణీకులు తమ తమ సామాన్లు సర్దుకుని, తమ వారి ఎదురు చూస్తున్నారు. అందరి కళ్ళు తమ వారి కోసం ఆత్రుతగా వెదుకుతున్నాయి. చూసుకున్నవారు చిరునవ్వులతో పరామర్శలు చేసుకుంటున్నారు. నా కోసం ఎవరొస్తారు? రావటానికి ఎవరున్నారు? రావడానికి ఎవరున్నారు? నాకు తెలియకుండానే నాలోంచి చిన్న నిట్టూర్పు వెలువడింది.

స్టేషను బయటకు నడిచాను. రిక్షా మాట్లాడి లాడ్జికి పొమ్మన్నాను. రిక్షా ముందుకు, నా ఆలోచనలు వెనక్కు పరిగెత్తాయి. ఫోటోల్లోనే తప్ప అమ్మ నాన్నలను చూడలేని దురదృష్టజాతకుడిని నేను. ఉన్న ఒక్క మామయ్యవల్ల బియ్యే నా కర్మవల్ల థర్డు క్లాసులో పాసయ్యాను. నే నెప్పుడు మామయ్య యింటికి వచ్చానో తెలియదు కాని, 'అప్పటికి నీ కింకా సరిగా మాటలే రావురా' అంటూంటుంది అత్తయ్య.



నేను ఎలిమెంటరీ స్కూల్లో చదువుతున్నపుడు కాబోలు రాధిక పుట్టింది. తెల్లగా, అందంగా, ఆరోగ్యంగా రబ్బరు బొమ్మలా వుండేది. కాని మామయ్య నన్నెప్పుడు రాధిక దగ్గరకుచేరనిచ్చేవాడు కాదు. రాధిక మొదటిసారి నన్ను బావ అని పిల్చినపుడు మామయ్య, అత్తయ్య పడిన ఘర్షణ నాకింకా గుర్తుంది.

రిక్షావాడు అడ్డంగా వస్తున్న ఆవులను అదలించటంతో ఆలోచనల దారం తెగిపోయింది. చుట్టూ చూశాను. ఊహించిన అందమైన పట్నం కళ్ళ ముందు కరగిపోయింది. రోడ్డు కిరువైపులా చెత్తా చెదారంతో వీధంతా అసహ్యంగా వుంది. రోడ్డుకడ్డంగా మురికి నీళ్ళు పారుతూ దుర్వాసన కలిగిస్తూంది. వచ్చేపోయే బస్సులు, బండ్లు ఆ నీటిని మనుష్యులపై చిమ్ముతున్నాయి. అక్కడే ఒక పక్కన కూరలు అమ్ముతున్నారు. మరొక పక్కన కుష్టురోగులు పైబడి అడుక్కుంటున్నారు.

సందులు, గొందులు తిప్పి రిక్షావాడు ఓ లాడ్జి ముందు తెచ్చి ఆపాడు. స్నానపానాదులు ముగించేసరికి తొమ్మిదిన్నర కావొచ్చింది. నే పని చేయబోయే ఆఫీసెక్కడో కనుక్కున్నాను.

బస్సు ఎక్కి ఆఫీసు చేరుకున్నాను.

రోపలికి మెల్లగా నడిచాను అందరూ ఒక సారి నా వైపు తలెత్తి చూశారు బల్లమీద ఒ యువకుడెక్కి ఏదో మాట్లాడుతున్నాడు అందరూ అతని చుట్టూచేరి చెప్పే విష యాన్ని ఆసక్తిగా వింటున్నారు నారాకని అతను గమనించాడు హల్లో రాంబాబు గారంటే మీరేనా అంటూ చొరవగా ల్పించుకొని నా పేరు జగన్నాధం అని తనను తాను పరిచయం చేసుకొని కరచా లనం చేసాడు

నా రాకవల్ల అతడు చెప్పే మాటలకు అంతరాయం కలగడంవల్ల కాబోలు మిగత వాళ్ళందరూ నా వేపు కొర కొర చూసారు అది గ్రహించి అతడు మళ్ళీ సంభాషణ కొనసాగించాడు

ఆ( ఎంత దాక వచ్చాను మా మామయ్య గ్రామానికి సంహం లాటి వాడన్నాను కదూ అందుకే ఆయన దగ్గర కెళ్ళి మామా గ్రామమెంవో! అంటూ సంబోధించాను అంతే కొట్టడానికి తయారయ్యాడు

అందరూ ఒక్కసారి గొల్లుమన్నారు గన్నాధాన్ని చూస్తే ముచ్చటేసింది జీవితాన్ని తేలికగా తీసుకుంటూ తాము నవ్వుతూ ఇతరులను నవ్వించే కళ దేవు చ్చే వరమని నా అభిప్రాయం

ఇక్కడింత గొడవ జరుగుతున్నా నవేమీ పట్టనట్టు చూరంగా ఓ యువతి తన మానాన తను టైపు చేసుకుంటుంది హెడ్ క్లర్కు రావటంతో అందరి నోళ్లు మూతబడ్డాయి ఆయన దగ్గరకెళ్ళి నన్ను నేను పరిచయం చేసుకున్నాను ఆర్డరు కాగితం చూపించాను తతంగాలన్నీ పూర్తయేటప్పటికి పదకొండు గంట లయింది కొంచెం సేపు నేను చేయ వలసిన పనిని వివరించారు

తరువాత ఆఫీసులో అందరికి పరి చయం చేయసాగారు జగన్నాధాన్ని పరి చయం చేయబోతుంటే హెడ్ క్లర్కుతో జగానికి అంతా నాధుడినైన నాకు పరి చయం చేస్తారేమిటి సార్? నాకెప్పుడో అతడితో పరిచయమై పోయింది అని నా వైపు తిరిగి ఆ అమ్మాయి వైపు వెళ్ళ మన్నకొగా కన్ను గీటాడు జగన్నాధం ప్రవర్తన నాకు ఆ క్షణంలో అసహ్యం కలిగించింది

అటు వైపు నడిచాము ఆమె మా రాకను గమనించ లేదు ఫైల్సు వేపు దీక్షగా చూస్తూ టకటక టైపు చేస్తూంది చూడమ్మా హెడ్ క్లర్కు పిలిచారు తలెత్తి పక్కనవున్న నేను అపరిచితుడిని కావటంవల్ల లేచి నిలుచుంది

కోల మొహం పెద్ద కళ్లు అందత్తె కాదుగాని ఆ ముఖంలో మటుకు ఏదో ఆకర్షణ మంచి చూడాలనిపించేలా వుంది నీలంరంగు మీద తెల్లని పూవులున్న చీర మెడలో ఒంటి పేట చైను పరీక్షగా చూడటంవల్ల కాబోలు పయిట నిండుగా కప్పుకుంది సిగ్గు పడ్డాను

ఇతనే రాంబాబు మన ఆఫీసులో కొత్తగా అప్పాయింట్ అయ్యారు

హెడ్ క్లర్కు నన్ను పరిచయం చేశారు

ఈవిడ మిస్ రాధారాణి ఎ ఎన్నో

ఇక చెప్పనక్కర లేదనుకుంటాను. అన్నారు నవ్వుతూ నైపు రైటరు వంక చూస్తూ.

ఆమె కూడా నవ్వి నా వైపు చూసి 'నమస్తే!' అంది చేతులు జోడించి.

నవ్వినపుడు పలువరుస తళుక్కుమంది.

గుండె ఝల్లుమంది. నా రాధిక కూడా ఇలాగే నవ్వేది. ఏ రూపాన్నయితే మనసులో నుంచి దూరంగా వుంచుదామని విశ్వప్రయత్నం చేస్తున్నానో ఆ రూపాన్ని ఈవిడ ఆ నవ్వు ద్వారా గుర్తుకు తెస్తున్నది.

'నమస్తే....నమస్తే!' తడబడ్డాను. హెడ్ క్లర్కుతో ముందుకు సాగిపోయాను.

ఆ వేళ ఐదు గంటల వరకు పెద్ద సంఘటనలేవీ జరగలేదు. సాయంకాలం లాడ్జికి వెళుతూ జగన్నాథాన్ని గదులను గూర్చి వాకాబు చేశాను. 'కొండమీద కోతినైనా పట్టుకోవచ్చు గాని ఈ వూర్లో గదులు పట్టడం మటుకు చాలా కష్టం. అయినా నా ప్రయత్న లోపం వుండదు,' అంటూ గదులు దొరికే ప్రదేశాలు కొన్ని చెప్పాడు. కె. జి. హెచ్. దిగువ భాగాన ఇద్దరం చీలిపోయాము.

సాయంకాలం ఆరుగంటల సమయాన జగన్నాథం చెప్పిన ప్రదేశాలలో గదుల వేటకు బయలుదేరాను. అంగళ్ళలో రంగు దీపాలు ఒకటొక్కటిగా వెలుగుతున్నాయి. ఏదో సినిమా విడిచి పెట్టినకాన్నారు. అలసిన మొహాలతో, నలిగిన బట్టలతో, చెదరిన వెంట్రుకలతో జనం బయటకు వస్తున్నారు. కొందరు జంటలు వాహ్యాళికి బయల్దేరుతున్నారు. వాళ్ళను చూస్తూంటే మనస్సులో ఈర్ష్య రేగింది. మామయ్యే గాని అడ్డు నిలవక పోయుంటే తను కూడా రాధికతో ఇలా తిరిగేవాడే కదా!

డబ్బుకు, ప్రేమకు ముడి పెట్టడం అనాదిగా వస్తున్న దురాచారాలలో ఒకటి. పెద్ద జీతకాడు కానంత మాత్రాన భార్యను ప్రేమగా, ఏ లోటు రాకుండా చూసుకోలేడా? ఉద్యోగం వచ్చిందని ఇంట్లో చెప్పటానికి వెళ్ళినపుడు లోపల మామయ్య మాటలు ఏ నాటికి మరచి పోలేనివి.

'ఇదిగో సార్వతీ! అలాటి పిచ్చి ఆశలు పెకోకు. నా కూతుర్ని కానీ ఆస్తి లేని వాడికి ఇచ్చి దాని గొంతు కోస్తానా? చాలు చాలు వాడిని చదివించింది. వాడి కాళ్ళ పైన వాడు నిలబడగలడు. రక్తసంబంధం కదాని ఏదో దయ తలుస్తే....'

మౌనంగా లోపలకు నడిచాను. మామయ్య నన్ను నిరసనగా చూసి కండువా దులిపి బయటకెళ్ళి పోయాడు. కన్నీటి పొరలు కనిపించనీయకుండా అత్తయ్య లోపలకెళ్ళి పోయింది.

రాధిక దగ్గర కెళ్ళాను. మంచం మీద పడుకుని ఏదో చదువుతూంది.


'నాకు ఉద్యోగం వచ్చింది రాధీ!' చెప్పాను.

'ఎప్పుడు? కంగ్రాచ్యులేషన్స్' అంది లేచి కూర్చుంటూ ఉత్సాహంగా.

'ఏం ఉద్యోగం? ఎక్కడ?' ప్రశ్నలు కురిపించింది.

'ఈ కాలం నా చదువుకెలాటిది దొరుకుతుందో వూహించలేవా?'

'విచిత్రంగా మాట్లాడుతున్నావే?....' అంది కళ్ళు పెద్దవి చేసి.



'నాకు అలాంటి శక్తికూడా వుందా? అది సరే గాని వైజాగ్‌లో పోస్టింగ్. జాయినింగు టైము కూడా ఎక్కువ లేదు. రేపే బయలుదేరుతున్నాను. నన్ను గుర్తించుకుంటావు కదూ....'

ఇక ఆ పైన మాటాడలేక పోయాను. గొంతా గాద్గధికమయిపోయింది. బయలు దేరే ముందు మామయ్య ఇంటిలో లేడు. బహుశా కావాలనో ఏమో వుండక పోయుండొచ్చు. స్టేషనుకు వస్తున్నపుడు ఎప్పుడూ కంట తడి పెట్టని రాధిక కళ్లు నీటితో మెరవటం చూశాను. ఒక్కక్షణం చలించి పోయాను. మనసు వెనుకకు లాగుతున్నా మామయ్య మాటలు నన్ను ముందుకు లాగుకొని పోయాయి.

ఆలోచనలతో 'హాస్పిటల్ అప్' ఎప్పుడెక్కానో నాకే తెలియలేదు. ఇక్కడ కొంచెం రద్దీ లేకుండా విశాలంగా వున్నట్లనిపించింది. అఫిషియల్ కాలనీ, కృష్ణ నగర్ అందమైన ప్రదేశాలనే చెప్పుకో వచ్చు. జగన్నాథం చెప్పినట్లు గదులు దొరకటం గగనమే? ఎక్కే గుమ్మం-దిగే గుమ్మం. దాదాపు అన్ని ఇళ్లు తిరిగాను. చివరకు కొద్దిదూరంలో ఒక డాబా మటుకు మిగిలింది.

చూసి పోదామనుకున్నాను. కాని అక్కడమటుకు దొరుకుతుందన్న నమ్మక మేమిటి? కానీ ఏదో ఆశ? ఆ ఆశే కదా మనిషిన జీవితాంతం ఒడుదుడుకుల్లో నడిపించి బ్రతికించేది.

అక్కడకు చేరుకున్నాను. ఎవరూ వున్న అలికిడి లేదు. బయట వరండాలో దీపం వెల్తురులో ముందుతోటలో పూచిన జినియాలు మెరుస్తున్నాయి. తలుపు

కొట్టాను. ఎటువంటి సమాధానమూ రాలేదు. ఒక్క-క్షణం ఆగి తిరిగి చప్పుడు చేశాను.

'ఎవరూ?....' ఎక్కడో పరిచితమైన గొంతు వినిపించింది. కొద్ది సేపటికి దక్షిణం వైపునున్న కిటికీ రెక్క తెరుచుకుంది. నా వూహ సరియైనదే! ఆవిడ మా ఆఫీసులో పని చేస్తున్న టైపిస్టు రాధారాణి.

'ఓ మీరా....రండి-రండి.' తలుపు తెరిచి లోపలి కాహ్వానించింది.

'కూర్చోండి.' అని కుర్చీ చూపించి లోపలికెళ్ళింది. మెల్లగా కూర్చున్నాను. గది చిన్నదైనా చూడ ముచ్చటగా ఉంది. అక్కడ బల్లపైనవున్న పత్రిక తిరగేయ సాగాను. ఇంతలో ఆవిడ వచ్చింది. చేతిలో కాఫీ కప్పు.

'ఇప్పుడివన్నీ ఎందుకండీ?' మొహమాటంగా తీసుకున్నాను.

'మరి మీరు....' అడిగాను.

'ఇప్పుడే భోజనం చేసేశాను. మీరు తీసుకోండి.' అంది చిన్నగా నవ్వుతూ. ఈవిడ నవ్వకుండా వుంటే బాగుండును. పదే పదే నా పాత గాయాన్ని రేపుతుందా నవ్వు.

'ఇక్కడ గదులు ఏవైనా దొరుకుతాయాండీ-దగ్గర్లో?' మీ ఇంటిలో వున్నాయా అని అర్థం వచ్చేలా అడిగాను.

'ఎక్కడో ఎందుకు? మీకభ్యంతరం లేకపోతే మేడపైన ఓ గది వుంది. ఇల్లుగలావిడ కూడా నాతో చెప్పింది ఎవరికేనా చెప్పమని.'

నా పని ఇంత సులభమై పోతుందని నేను వూహించలేదు. గదెలా వున్నా వెంటనే చేరిపోదామనుకున్నాను. కాని గది నేననుకున్న దాని కన్న చాలా బాగుంది. కిటికీలో నుంచి సముద్రం స్పష్టంగా కనిపిస్తుంది.

అద్దె కూడా ఎక్కువ కాదు. 'రేపొద్దునే వచ్చేస్తాను.' ఇల్లుగలావిడకు అడ్వాన్సు ఇస్తూ అన్నాను.

కాని రాధారాణి కల్పించుకుంటూ 'రేపు పొద్దున్న మంచిది కాదు. సాయంకాలం రండి. పైగా గది కడిగించాలి కూడా!' అంది.

నాకు ఈ తిధి వారాలపై నమ్మకం లేదు. కాని రాధారాణి మాటలకు అడ్డు చెప్పలేక పోయాను. ఆవిడ వాళ్ళమ్మను చూపించింది. ఒకప్పుడు బాగా బ్రతికిన వాళ్ళే! కాని కాలం కలిసి రాక చితికిపోయిన కుటుంబం అది.

'నా బెంగల్లా దీని పెళ్ళి గురించే నాయనా! ఇదొక్కటీ అయిపోతే నేనేమైనా ఫర్వాలేదు.' అందావిడ నాతో విచారంగా.

'మా అమ్మకెప్పుడూ నా పెళ్ళి గురించే ఆలోచన ఇప్పుడు నాకేమైంది చెప్పండి.' అంది నవ్వుతూ. నవ్వుతున్నా ఆ మొహంలో కదలిక నీలి నీడలు నే గమనించక పోలేదు. మర్నాడే గదిలోకి వచ్చి చేరిపోయాను. రోజులు గడుస్తున్నాయి. జగన్నాధం తరువాత తక్కువ అద్దెలో ఇంకో గది గురించి చెప్పాడు. కాని వద్దని చెప్పేశాను.

మామయ్య దగ్గర నుంచి మొదట్లో ఒకటి రెండు ఉత్తరాలు వచ్చాయి. తరువాత తను ఎన్ని జాబులు వ్రాసినా జవాబులు లేవు. నేను కూడా వ్రాయటం తగ్గించుకున్నాను. రాత్రిళ్లు కిటికీలోంచి సీటిలో పడి మెరుస్తున్న వెన్నెల కాంతులను చూస్తూ ఆఫీసులో పడ్డ శ్రమఅంతా మరచిపోయేవాడిని. రాధారాణీతో స్నేహం అభివృద్ధి అయింది. తరుచు అనేక విషయాలపై చర్చలు జరుపుతుండేవాళ్ళం. నేను నిరాశావాదిని. కాని ఆమె మటుకు మనసున్నప్పుడు మార్గం వుంటుందని వాదించేది. రెండు మూడుసార్లు రాధిక విషయం చెప్దామనుకున్నాను. కాని ఏమనుకుంటుందోనని ఆ సంగతిని వాయిదావేసే వాడిని.

ఒకరోజు సాయంకాలం పూర్ణా మార్కెట్‌లో తిరుగుతున్నప్పుడు మా ఊరతను కనిపించాడు. ఎంత వద్దనుకున్నా మామయ్య, అత్తయ్య సంగతి అడగకుండ వుండలేకపోయాను. అతను చెప్పిర మాటలు నాకు శరాఘాతాలు అయ్యాయి. రాధికకు పెళ్ళి నిశ్చయం అయిందట. ఊహించినదేనైనా పాత జ్ఞాపకాలు మనసును కలవరపెట్టసాగాయి. ఇన్నాళ్లు నాదని కలలుగన్న రాధిక ఇంకొకరి సొత్తనుకోవటం భరించలేక పోతున్నాను.

రాత్రంతా ఆలోచనలతో సతమతమయ్యాను. తెల్లవారిఝామున కొద్దిగా మగతగా నిద్ర పట్టింది. పొద్దున లేచే సరికి కళ్ళు మండుతున్నాయి. నా హృదయంతోపాటు నా ఒళ్ళు వేడితో కాగిపోతూంది. కణతలు పగిలి పోతున్నాయి. ఇన్‌స్పెక్షన్ రోజులు కాబట్టి సెలవు పెట్టడానికి వీఖలేదు. రాధారాణి కూడా రెండుమార్లు అడిగింది అలా వున్నారేం అంటూ! ఏమీ లేదని తప్పించుకున్నాను. జ్వరాన్ని లక్ష్యపెట్టకుండా ఆఫీసుకు వెళ్ళాను.

మధ్యాహ్నం మూడున్నరకుగాని పని తెరిపినివ్వలేదు. రాధిక పెండ్లి విషయం జ్ఞప్తికి వచ్చినప్పుడల్లా మనస్సంతా ఆవేదనతో నిండిపోయి. శరీరంలో నిస్సత్తువ ఆవహించేది. నా యీ ఆవేదన అంతఉత్తరం ద్వారా తీర్చుకుందామనిపించింది. వెంటనే కాగితం, కలం తీసుకున్నాను

"డియర్ రాధీ!

ఉత్తరం ఎక్కడ నుంచని ఆశ్చర్యపోతున్నావు కదూ! నేనే, నిన్ను అనుక్షణం గుండెలలో దాచుకుని పైకి వ్యక్తం చేయలేక కుమిలి పోతున్న అభాగ్యుడిని ఎప్పటికైనా నిన్ను చేరుకుంటాననే ఆశతోనే ఇన్నాళ్లు జీవించి వున్నాననటంలో అతిశయోక్తి లేదనుకుంటాను. నన్ను ఒంటరివాడిని చేసి అందరూ అందని శిఖరాలకు చేరిపోతున్నారు. నాకప్పుడప్పుడు అనిపిస్తూంటుంది నువ్వు కూడా నన్ను మోసం చేస్తే నేను బ్రతికి ఏం చేయాలని? ఇంకేం వ్రాయాలో తోచటంలేదు

ప్రేమతో

రాంబాబు.'

ఉత్తరం వ్రాసి. బంట్రోతు వచ్చి ఆఫీసరుగారు పిలుస్తున్నారనేంతవరకు బల్లమీద తలాన్చి పడుకునుండిపోయాను

అర్జంటుగా ఫైల్సు ఏవో వ్రాయాలి, టైపు చేయించి మర్నాటికంతా పంపాలట కాఫీ తాగొచ్చాను. కడుపులో వికారంగా వుంది, అలాగే మొండిగా కూర్చుని గంట దాక వ్రాసాను. కాగితాలు రాధారాణి కిచ్చాను. పాపం ఆమె టైపు చేయవలసి నది ఇంకా చాలా వున్నాయి. వేళ్లు చక చక టైపు రైటరు మీద నాట్యమాడుతు న్నాయి. 'అమ్మకు చెప్పండి నేను రావటం కొద్దిగా ఆలస్యమవుతుందని' అంది ముంగురులు పైకి తోసుకుంటూ,

'నేనుండేవాడినే, కాని ఒంట్లో బాగా లేదు' క్షమాపణగా అన్నాను.

ఆమె నవ్వి 'ఫర్వాలేదు. వెళ్ళి రెస్టు తీసుకోండి' అంది.

ఆ మాటలలో ఏదో ఆప్యాయత ధ్వనించింది,

గదికి నడవలేకపోయాను. రిక్షాలో ఇంటికి చేరాను, తలుపు తీయంగానే కింద కవరుపడి వుంది, తీసి చూసాను, శుభ లేఖ, నా రాధికకు పెళ్ళి, ఆ సమయంలో గట్టిగా నవ్వాలనిపించింది,

ఏ ఆశలు తీరని బ్రతుకును చూసి,

ఏ ఆశయాలు నెరవేరని జీవితాన్ని చూసి,

నాలాటివాడిని సృష్టించిన దేవుడు తెలివితక్కువతనాన్ని చూసి. రాధికను ఎలా మర్చిపోవాలి? అభిమానం చంపుకో వాలంటే కసి పెంచుకోవాలి,

మధ్యాహ్నం వ్రాసిన పుత్తరాన్ని చింపేద్దామని జేబులో చేయి పెట్టాను, అక్కడ లేదు. జేబులన్నీ తడిమాను. కని పించలేదు, ఎక్కడ పారేసుకున్నుంటాను? ఆఫీసులో వుంచేయలేదు కదా! ఈ ఆలో చన రాగానే గుండె ఒక్క క్షణం కొట్టు కోవటం మానేసింది, ఆ ఉత్తరాన్ని రాధా రాణి చూడకుండా వుంటుందా! పైగా సంబోధన చూసి తనకు వ్రాసినదేనని అభిప్రాయపడటానికి ఎంతయినా అవ కాశం వుంది,

ఇది ప్రేమలేఖ అనుకోదూ? నాపైన వున్న మంచి అభిప్రాయం సడలిపోవ టానికి ఇది దోహదం చేయదూ? ఛ ఛ ఎంత పని చేసాను? ఆత్మీయులు లేక పోయినా ఆప్యాయంగా ఆదరించేవారిని పోగొట్టుకున్నాను. ఏందుకిలా జరుగు తున్నది!

ఏమిటి నా జీవితం! ఎవరి కోసం ఈ జీతం?

నాలో ఒక భయంకరమైన ఆలోచన ప్రవేశించింది,

ఆత్మహత్య చేసుకుంటే? ఇదే నా జీవితమనే సమస్యకు సరియైన పరిష్కార మార్గం, ఇక ఆలస్యం చేయను.

పదవ నెంబరు బస్సు ఎక్కి రామ కృష్ణ మిషను చేరుకున్నాను, సముద్రం మీద చీకట్లు ముసురుకుంటున్నాయి. చంద్రుడింకా ఉదయించలేదు. ఓడ ఒకటి కొండ పక్కనుంచి పోర్టులోకి వెళు తూంది. జంటలు జంటలుగా ఆడ మగ కలిసి తిరుగుతున్నారు. వాళ్ళ సంతోషం గుండెలలో మంటను రేకెత్తిస్తూంది,

ఈ అసూయి ద్వేషాలకు ఇక నేను శాశ్వతంగా దూరమయిపోతాను, నక్ష త్రాలు మినుకు మినుకుమంటూ బయట పడుతున్నాయి, ఒక పెద్ద అల ఒక గుజ్జన గూడును నేలమట్టం చేసింది.

మళ్ళీ యింకో కెరటం ముసుప్పు గుజ్జన గూడున్న గుర్తు కూడా లేకుండా చేసింది.

నా జీవితంకూడా గుజ్జనగూడువంటిది. విధి అనే అల తాకిడికి శిథిలమయి పోయింది. నన్ను గురించి ఆలోచించే వారిక వుండరు. ఒంటరితనం తలచు కుంటుంటే గుండె ఆవేదనతో బరువెక్క సాగింది.

అప్రయత్నంగా జేబులు తడిమాను. చిల్లర తగిలింది. తీసి కసిగా నీట్లోకి విసి రాను. నిశ్శబ్దంగా మింగేసింది సముద్రం. వెధవ డబ్బు. ఇదే కదా రక్త సంబంధా లను తెంచి జీవితాలతో ఆటలాడేది? రెండడుగులు ముందుకు వేశాను. ఒకసారి వెనక్కు చూసాను. అందరూ నన్నే చూస్తున్నట్లు భ్రమ కలిగింది. ఉహుం ఇది సమయం కాదు. జనం ఇప్పుడి ప్పుడే వెళ్ళేటట్లు లేరు. రోడ్డుదాక నడచి వచ్చాను.

యూనివర్సిటీ వైపుకి బస్సొకటి మెలి కలు తిరుగుతూ వెళుతూంది. లైటుహౌసు నిర్విరామంగా పని చేస్తూంది. ఓడలు కొన్ని లంగర్లు వేసుకొని నిశ్చలంగా నిల బడి వున్నాయి.

రామకృష్ణ మిషను వైపు దృష్టి సారిం చాను. అక్కడెవరో ఉపన్యసిస్తున్న ట్లుంది. ప్రశాంతత కోసం అక్కడకు నడిచాను. నే వెళ్ళేసరికి ఉపన్యాసం ముగి సింది; అందరూ మెల్ల మెల్లగా బయట కెళుతున్నారు. లోపలకు నడిశాను.

అయన కాషాయ వస్త్రాలు ధరిం చారు. స్ఫురద్రూపి. ఆయన కళ్ళలోని ఏదో కాంతి నన్నాయన కళ్ళలోకిసూటిగా చూడనీయకుండా చేసాయి. ఆయనను చూడగానే నాలోని ఆవేదనంతా వ్యక్తం చేయాలనిపించింది. ఇంకా సందిగ్ధావస్థ లోనే వుండగా ఆయన 'ఏం కావాలి నాయనా?' అని ప్రశ్నించారు.

ఒక్క క్షణం తటపటాయించాను. చివరకు సాహసించి, 'జీవితంలో కోరి నది లభ్యం కానపుడు, మమతలు మరు గున పడిపోయినపుడు ఆ వ్యక్తి కర్తవ్య మేమిటి?' అనడిగాను. ఆయన చిరునవ్వు నవ్వారు: ఉద్వేగాన్ని అణచుకోలేక పోయాను.

"ఆత్మహత్య కాదా?" రెట్టించాను.

"ఆత్మహత్య అంటే?' ప్రశ్నించారు. ఆయన కన్నులలో అదే ప్రశాంతత. వదనంలో అదే మందహాసం.

'అదే....ఆత్మను....హత్య....' తడ బడ్డాను.

'పిచ్చివాడా! ఆత్మను నశింపచేయ గలవా? దానికి చావు పుటకలు లేదు. ప్రేమచేతకాని, క్రోధమువల్లకాని భేదము గేతగాని అది చలించదు. నివురు గప్పిన నిప్పులా, మురికి నిండిన అద్దములా, కామముచేత నీ ఆత్మజ్ఞానము కప్పబడి వుంది...."

'కాని' మధ్యలో ఆపాను. 'నేనొక స్త్రీని మనసారా ప్రేమించాను. శారీరకంగా వాంఛించలేదు. అది కామ మెలా అవు

తుంది? నాది నిష్కలంకమైన ప్రేమ, నాకెందుకీ మహోక్షోభ?' ఆవేశంగా అడిగాను

ఆయన కొద్దిసేపు కన్నులు మూసుకున్నారు. ఏమి చేస్తారోనని ఆతృతగా ఆయన వైపు చూస్తుండిపోయాను.

'కామమంటే కోరిక నాయనా! ఈ దేహాదులను ఇచ్ఛవచ్చినట్లు ఆడించే ఇంద్రియాలు గొప్పవి, కాదనను. కాని వీటిని జయించగలిగినది మనస్సు. ఆ మనస్సును అదుపులో వుంచేది వివేకమైన బుద్ధి. అది లేనపుడు ఆత్మచింతన లభించదు. ఆత్మచింతన లేకుండా శాంతి రాదు. శాంతి లేనపుడు సుఖానికి తావెక్కడిది?'

ఆయన మాటలను మంత్రముగ్ధుడిలా వింటూండిపోయాను.

'వెర్రివాడా! నా తలపై చేయివేసి ఆప్యాయంగా నిమిరారు. నాలో ఏదో నూతన శక్తి ప్రవేశించి నట్లయింది,

'ప్రాణత్యాగం చేసి మనస్సును నశింప చేసుకోవటంకంటె వివేకవంతుడై ఆ మనసును అదుపులో వుంచుకోవటం ఉత్తమం కాదంటావా? నా సందేహాలన్నీ పటాయించలయ్యాయి. జ్ఞానమనే దీపం చేరుకొనే కొలది అజ్ఞానమనే నీడ తరగిపోసాగింది. ఒక దృఢ నిశ్చయాని కొచ్చాను.

'వెళ్లు నాయనా వెళ్లు! మానవుడెపుడూ తోటి మానవుడికై జీవించాలి కాని మానవునిపై ఆధారపడి జీవించకూడదు. ఈ సత్యం మరచిపోకు. నీకు శుభం జరుగుతుంది' నన్ను దీవించారాయన,

ఆయనకు రెండు చేతులు జోడించాను కళ్లు మూసుకుని వుండిపోయాడు. బయటకు వచ్చాను. నా రాధికను మనసారా ఆశీర్వదిస్తాను; రాధారాణికి క్షమావణ చెప్పుకుంటాను. మనసెంతో తేలికపడినట్లయింది. గదికి నడికి వచ్చాను.

తలుపులు దగ్గరకు వేసున్నాయి, తోసు కొని లోపలికెళ్ళి లైటు వేసాను. గదంతా వెలుగుతో నిండిపోయింది. బల్లవైపు చూపులు సారించాను. మధ్యాహ్నం నేను వ్రాసిన ఉత్తరంతోబాటు మరొక కాయితము రెపరెపలాడుతూ కనిపించింది, ఒక్కవుదుటున అక్కడకు చేరుకున్నాను. గోడమీద ఒక పురుగు బల్లినోటి కందకుండా ఎగిరిపోయింది, కాయితం విప్పిచూశాను. అపరిచితమైన దస్తూరి, చదివాను.

''రాంబాబుగారికి—

ఈ ప్రపంచంలో ఎవరూ ఎప్పుడూ ఒంటరివారు కారు. అలా అనుకోనినాడు ఆత్మవంచనే అవుతుంది, మీ అనురాగం కోసం మీ ఆప్యాయత కోసం అలమటించేవారు ఒకరున్నారని మీకెలాచెప్పను?

మీ

రాధారాణి,

జ్యోతి